## ‘మధ్యాహ్న భోజన’ బిల్లులు చెల్లించాలని వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు

ఇల్లంతకుంట, డిసెంబర్ 5: తమ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులు గురువారం తహసీల్దార్ ఫారుక్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ నాడు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ఎవరూ ముందుకు రాని క్రమంలో తామే ముందుకు వచ్చి నిర్వహించామన్నారు. ప్రభుత్వం వేతనాలు సరిగ్గా ఇవ్వకున్నా విద్యార్థులకు సమయానికి అన్ని విధాలా వండి పెట్టినట్లు గుర్తు చేశారు. కానీ కొద్దిరోజులుగా ప్రభుత్వం వేతనాలతోపాటు పెండింగ్ బిల్లులు ఇవ్వడంలేదని, ఇలా అయితే పథకాన్ని ఎలా నిర్వహించగలమో..? చెప్పాలని ప్రశ్నించారు. ఇది గాక నూతన విధానాలు అమలు చేస్తూ సిబ్బందిని తొలగించే ప్రయత్నాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సూచించారు. ప్రభుత్వం స్పందించి నిర్వాహకుల వేతనాలు పెంచి, బిల్లులు చెల్లించి, సమస్యలు పరిష్కరిస్తేనే నాణ్యమైన భోజనం అందించగలమని చెప్పారు. ఇక్కడ జుబేరా, సుశీల, రాజవ్వ, బాలమని, లక్ష్మి, దేవవ్వ, తారవ్వ, భూదవ్వ, శంకరవ్వ, లక్ష్మి, ఎల్లవ్వ ఉన్నారు.


**NOTICE**
Form no.2
SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order. V Rule 3 &5)
**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : SIRCILLA**
**S.O.P. No. 08 OF 2024**

Between:
**Burra Yadagiri Goud** ...Petitioner
And
1) The Assistant P.F. Commissioner (Pension), Regional Office, Karimnagar
2) Union Bank of India, Sircilla Branch, R/by its Manager
3) In re (whomever so concerned) ...Respondents

To,
Whom so ever concerned,
Whereas the petitioner above named have filed above petition for grant of succession certificate in their favour declaring that, the petitioners are entitled to receive the capital amount of Rs. 60,000/- (Sixty Thousand Rupees only) and other benefits accrued therein P.F. Account no. PPO/35639 from the office of AAST.P.F. Commissioner (pension), Employees Provident Fund Organization, Sub-Regional Office, Karimnagar.
Take notice that, those who are interested to claim the said amount, they may appear before this Hon'ble court on the 19th day of December, 2024 at 10.30 AM. Or by a duly authorized pleader and be prepared to adduce any documentary and oral evidence upon which you rely and that in default of your appearance, the said petition will be heard and determined in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/- **ASHWIN C IRUKULLA,** Advocate
Sircilla. Cell: 99482 92468



నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**
I, KANDHALA RAJASHEKAR REDDY, S/o. KANDHALA RAM REDDY, R/o. H.No. 2-23, Godiselapeta village, Endapalli mandal, Jagtial dist, TG, corrected as my spouse/wife name MANJULA KANDHALA in place of MANJULA MANJULA for passport (No: Y6573583) purpose.

**CHANGE OF NAME**
★Guguloth Padma W/o. Guguloth Gadhar (old name) H.No: 5-116/5, Badi Thanda, mandal Rudrangi, Rajanna Sircilla Dist. my Name was changed to GUGULOTH RAJITHA, W/o. GUGULOTH GADHAR (New Name)
NTK-335492

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189


## దరఖాస్తులకు ఆహ్వానం

వేములవాడ రూరల్, డిసెంబర్ 5: మర్రిపల్లి కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా టీచర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. సీఆర్‌టి బయోసైన్స్, సీఆర్‌టీ హిందీ బోధనకు అతిథి ఉపాధ్యాయులుగా పనిచేసేందుకు జిల్లాకు చెందిన ఆసక్తి గల మహిళా అభ్యర్థులు శుక్రవారం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ పాలనలో విద్యారంగం సర్వనాశనం


ముస్తాబాద్: మాట్లాడుతున్న కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, నాయకులు

- గురుకులాల్లో ఏం జరుగుతోంది
- లోపలికి వెళ్లేందుకు అనుమతి ఎందుకు నిరాకరిస్తున్నారో చెప్పాలి
- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్
- గురుకులాల నిర్వీర్యానికి కుట్రలు: సింగారం దేవరాజు

ముస్తాబాద్, డిసెంబర్ 5: రాష్ట్రంలో సీఎం రేవంత్ పాలనలో విద్యారంగం సర్వనాశనమైందని, విద్యా శాఖ మంత్రి లేకుండా విద్యా వ్యవస్థను ఎలా నడుపుతున్నారో అర్థంకావడం లేదని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ విమర్శించారు. గురువారం ముస్తాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, నాయకులతో కలిసి వెళ్లగా, సిబ్బంది అడ్డుకున్నారు. లోపలికి వెళ్లేందుకు ప్రిన్సిపాల్ అనుమతించలేదు. దీంతో నాయకులు ఎంఈవోకు ఫోన్ చేసి మాట్లాడితే బీఆర్ఎస్ నాయకులు, ప్రెస్, ఎవరినీ అనుమతించవద్దని పై నుంచి ఉత్తర్వులున్నట్లు చెప్పారని, అసలు గురుకులాల్లో ఏం జరుగుతుందో చెప్పాలని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ పిల్లలపై ప్రభుత్వం నిర్లక్ష్యం బట్టబయలు కాకుండా ఉండేందుకే బీఆర్ఎస్ నాయకత్వాన్ని గురుకులాల సందర్శన చేయకుండా అడ్డుకుంటున్నారని, ఇది కాంగ్రెస్ సర్కారు అరాచకపు పాలనకు నిదర్శనంగా నిలుస్తున్నదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరు దిలీప్, మండల ఇన్‌చార్జి గాడిచర్ల భరత్, మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, శేఖర్ చారి పాల్గొన్నారు.

### గురుకులాల నిర్వీర్యానికి కుట్రలు: సింగారం దేవరాజు

వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఓ వెలుగు వెలిగిన గురుకుల పాఠశాలల నిర్వీర్యానికి సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు సింగారం దేవరాజు ఆరోపించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి వెంగళ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల్లో సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన గురుకులాల బాట కొంత ఉద్రిక్తతకు దారితీసింది. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్ కేజీవీబీ, వీర్నపల్లి మండలకేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాల సందర్శనకు బీఆర్ఎస్‌వై నాయకులు వెళ్లగా, పోలీసులు అడ్డుకున్నారు. లోపలికి అనుమతి లేదంటూ గేట్లు మూసివేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు సింగారం దేవరాజు, యువజన విభాగం మండలాధ్యక్షుడు పొన్నం దేవరాజు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేస్తే, వాటిని నిర్వీర్యం చేసేందుకు రేవంత్ కుట్ర పన్నుతున్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం హాస్టళ్లను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. పోలీసుల పహారాలో విద్యాసంస్థలు ఉంచడం, హాస్టళ్లను సందర్శించకుండా నిషేధించడం సరైన పద్ధతికాదన్నారు. ఇక్కడ మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, నేతలు కొర్రి అనిల్, ప్రమోద్, తిరుపతినాయక్, బాబు, నాగరాజు, జుబేర్, రాము ఉన్నారు.

### సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వాలి

గంభీరావుపేట, డిసెంబర్ 5: ప్రభుత్వ వసతి గృహాల్లో సమస్యలు ఉన్నట్లయితే సమాచారం అందించాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నేతలు విద్యార్థులకు సూచించారు. గురువారం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల, నర్మాల గురుకుల విద్యాలయం, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలను సందర్శించారు. కళాశాల గేటు వద్ద ఫోన్ నంబర్లతో కూడిన స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో నేతలు దోసల శంకర్, చిట్టంపల్లి బిక్షపతి ఉన్నారు.

# రేషన్ డీలర్ల భర్తీకి నోటిఫికేషన్

- వేములవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో పెద్ద సంఖ్యలో ఖాళీలు
- దరఖాస్తులకు 18వ తేదీ ఆఖరు

వేములవాడ, డిసెంబర్ 5: వేములవాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ, వేములవాడ రూరల్ మండలం, జయవరం, చెక్కపల్లి, నమిలి గుండపల్లి, అచ్చన్న పల్లి, చందుర్తి మండలంలోని చందుర్తి, నర్సంగాపూర్, అనంతపల్లి, కిష్టంపేట, లింగంపేట, కోనరావుపేట మండలంలోని కోనరావుపేట, అజ్మీర తండా, నిమ్మపల్లి 1, నిమ్మపల్లి 2, గోవిందరావుపేట, బోయినపల్లి మండలంలోని రత్నంపేట గ్రామాలలో ఖాళీగా ఉన్న స్థానాలతోపాటు కొత్తగా ఏర్పడిన రేషన్ దుకాణాలకు డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. నిబంధనల ప్రకారం ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పౌరసరఫరాల నిత్యావసర సరుకుల వ్యవస్థలో పనిచేసే ఉద్యోగులు, వారి బంధువులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హత లేదని చెప్పారు. క్రిమినల్ కేసులు ఉన్న వారికి అర్హత లేదన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన, ఆయా గ్రామాలకు చెందిన వ్యక్తులకు మాత్రమే అవకాశం ఉంటుందని, రేషన్ డీలర్‌గా నియమితులైన వ్యక్తి తప్పనిసరగా ఐదేండ్లపాటు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతోపాటు నివాసం, తదితర ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 18న సాయంత్రం 5 గంటలలోపు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. 29న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్దేశించిన విద్యాసంస్థల్లో అర్హత పరీక్ష నిర్వహిస్తామని, ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి డీలర్లుగా నియమిస్తామని నోటిఫికేషన్‌లో వివరించారు.

## ఇండ్లు రాని వారికి ప్రాధాన్యమివ్వాలి

కలెక్టరేట్, డిసెంబర్ 5: అర్హులై కూడా డబుల్ బెడ్ రూమ్ డ్రాలో ఇల్లు రాని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఎం సిరిసిల్ల పట్టణ కమిటీ నాయకులు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల పట్టణంలోని నిరుపేదలకు నివాస స్థలంతోపాటు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందించాలని కోరుతూ, అర్హులైన నిరుపేదల లిస్టును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, జిల్లా కమిటీ సభ్యులు అన్నల్‌దాస్ గణేశ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో చాలా మంది నిరుపేదలు ఇండ్లు లేక ఏండ్లుగా అద్దె నివాసాల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని, వాకి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇక్కడ మోర తిరుపతి, నల్ల బాలు, మోర పద్మ, లావణ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

వేములవాడ, డిసెంబర్ 5: వేములవాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం గురువారం వైద్య పరీక్షలు చేసింది. ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నవారికి మందులు అందజేయడమే కాకుండా రక్తహీనత, తదితర సమస్యలతో బాధపడుతున్న వారికి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు సూచనలు చేశారు. ఇక్కడ వైద్యులు లహరిక, పావని, ఫార్మసిస్ట్ ఎండి గౌస్, సౌజన్య, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు అంజయ్య ఉన్నారు.

## ప్రపంచ నేల దినోత్సవం

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 5: జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలైన బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహించారు. నేలల ఆరోగ్య పరిరక్షణలో మట్టి పరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ ఏఈవో గౌతమి, విద్యార్థులు అభిరామ్, భరత్, సోనీ, సుస్మిత ఉన్నారు.

# విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభం

బోయినపల్లి, డిసెంబర్ 5: రాష్ట్రంలో విద్య రంగం అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గురువారం కోరెం నుంచి అనంతపల్లి మీదుగా నల్లగొండ రహదారి బీటీ రహదారి నిర్మాణం పనులను, బోయినపల్లి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా బోధన అందించాలని, వచ్చే విద్యా సంవత్సరం అధిక సంఖ్యలో విద్యార్థులు చేరేలా కృషిచేయాలని టీచర్లకు సూచించారు. ఇక్కడ పీఆర్ ఈఈ భూమేశ్వర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మండల అధ్యక్షుడు వన్నెల రమణరెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో జయశీల, ఇన్‌చార్జి ఎంఈవో శ్రవన్‌కుమార్ ఉన్నారు.


బోయినపల్లి: కోరెం–అనంతపల్లి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## చేతగాని పాలనకు విజయోత్సవాలా..?

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ
- వేములవాడలో బైక్ ర్యాలీ

వేములవాడ, డిసెంబర్ 5: ఆరు అబద్ధాలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏడాదిలో చేసిందేమీ లేదని, చేతగాని పాలనకు విజయోత్సవాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటని జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడుతూ గురువారం పార్టీ శ్రేణులతో వేములవాడలో బైక్ ర్యాలీ తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఏమాయ్యాయో..? చెప్పాలని ప్రశ్నించారు. రైతుబంధు పోయిందని, రైతు బీమా జాడలేదని, ఉచిత బస్సుల పేరుతో ఆటో కార్మికులను రోడ్డున పడేశారు అంటూ విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్ర మహేశ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంతోష్ బాబు, నాయకులు గోపు బాలరాజు, బండ మల్లేశం యాదవ్, రాజ్ కుమార్ ఉన్నారు.


వేములవాడ పట్టణంలో ర్యాలీ తీస్తున్న నాయకులు

# వేములవాడ కేజీబీవీకి రోడ్డు వేయండి



వేములవాడ పట్టణ పరిధిలోని కేజీవీబీ పాఠశాల వద్ద మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు

వేములవాడ, డిసెంబర్ 5: వేములవాడ పట్టణ పరిధిలోని కస్తూర్బా పాఠశాలకు రోడ్డు వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పాఠశాల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని విలేకరులతో మాట్లాడారు. వేములవాడలో మొదటి బైపాస్ రహదారి నుంచి కస్తూర్బా పాఠశాల దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో లోపలికి ఉంటుందని, స్కూల్‌కు వచ్చే దారి అధ్వానంగా ఉందన్నారు. పూర్తిగా గుంతలమయం కావడంతో కనీసం బైకులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇంకా పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయని, చుట్టూ ప్రహరీ లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి కేజీబీవీకి రోడ్డు సౌకర్యం కల్పించి ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కడారి శివ నాయకులు ఉన్నారు.

## వన సంరక్షణపై అవగాహన

చందుర్తి, డిసెంబర్ 5: వన సంరక్షణపై అటవీశాఖ అధికారులు గురువారం లింగంపేట గ్రామంలో అవగాహన కల్పించారు. పశువుల కాపర్లు, బీడీలు, చుట్టలు తాగి అడవుల్లో పడేస్తే చెట్లకు నిప్పంటుకొని నష్టం వాటిల్లుతుందనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. అగ్ని ప్రమాదాల వల్ల చెట్లకే కాకుండా జీవరాశులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ఇక్కడ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేంద్రరావు, ఎఫ్ఎస్ వోలు, సిబ్బంది ఉన్నారు.

## ఆరు గ్యారంటీలని చెప్పి.. 66 మోసాలు చేసింది

బోయినపల్లి, డిసెంబర్ 5: కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు అనేక మాయమాటలు చెప్పి నిండా ముంచిందని, ఆరు గ్యారెంటీలని చెప్పి చేసిన 66 మోసాల గురించి ప్రజలకు తెలియ చేయాలని బీజేపీ రాష్ట్ర శాఖ విడుదల చేసిన చార్జిషీట్‌ను బోయినపల్లిలో స్థానిక నాయకులు గురువారం ప్రదర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అని చెప్పి మోసం గద్దెనెక్కి ఏడాది పూర్తి చేసుకున్నదని, ఏం సాధించిందని విజయోత్సవాలు నిర్వహిస్తున్నదో చెప్పాలన్ని ప్రశ్నించారు. మహిళలకు రూ.2500, కల్యాణ లక్ష్మి కింద రూ.లక్ష, తులం బంగారం, రైతులకు రూ.15వేల రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉదారి నరసింహ్మా చారి, పరశురాములు, శ్రీనివాసరెడ్డి, ఉపేందర్ ఉన్నారు.

## 8న ఉచిత కంటి ఆపరేషన్లు

బోయినపల్లి, డిసెంబర్ 5: కొదురుపాక బుచ్చమ్మ చంద్రమౌళి మెమోరియల్ ట్రస్టు కంటి దవాఖానలో ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు బీసీఎం కంటి దవాఖాన వ్యవస్థాపకులు ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.వైరాగ్యం రాజలింగం–రీట బహదూర్‌షా దంపతులు తెలిపారు. 30 మంది ఉచిత కంటి ఆపరేషన్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, ఇంకా ఎవరైనా ఆపరేషన్ అవసరం ఉన్న వారు శనివారం వరకు దవాఖానకు వచ్చి పరీక్షలు చేయించుకుంటే వారికి కూడా ఫ్రీగా చేస్తామని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

వేములవాడ రూరల్, డిసెంబర్ 5: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పేర్కొన్నారు. గురువారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో వేములవాడ రూరల్ మండల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నీని నిర్వహించి, మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. అనంతరం నిర్వాహకులను వారు అభినందించారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు సంఘస్వామి, బత్తిని ఎల్లాగౌడ్, జాగిరి సురేష్, మాజీ సర్పంచ్ కట్కం మల్లేశం, సుమన్, పొన్నం మహేశ్‌గౌడ్, రాజు, వెంకటేశ్, వేణు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో తనిఖీ

వీర్నపల్లి, డిసెంబర్ 5: మండలకేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో రీడింగ్ రూమ్‌కు కావల్సిన ఫర్నీచర్, పుస్తకాలు అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇక్కడ ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, ఎంఈవో తుమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దినకర్, మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, మాజీ ఎంపీటీసీ అరుణ్, సెక్రటరీ మల్లయ్య ఉన్నారు.

## టిప్పర్ స్వాధీనం

బోయినపల్లి, డిసెంబర్ 5 : వరదవెల్లి శివారులో వరద కాలువకు సంబంధించిన మట్టిని అక్రమంగా తరలిస్తుండగా టిప్పర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ తెలిపారు. జరిమానా కోసం మైనింగ్ అధికారులకు సిఫారసు చేయనున్నట్లు వివరించారు.

## వృద్ధుడి ఆత్మహత్య

బోయినపల్లి, డిసెంబర్ 5: విలాసాగర్ గ్రామానికి చెందిన వృద్ధుడు గంగిపల్లి మల్లయ్య (85) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ తెలిపారు. మల్లయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దవాఖానలకు వెళ్లినా నయం కాలేదు. బుధవారం ఇంట్లో ఎవరూ లేని టైంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లయ్య కొడుకు రాజేశం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

రుద్రంగి, డిసెంబర్ 5: రుద్రంగిలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతిని రుద్రంగి మేర కుల సంఘం సభ్యులు గురువారం శాలువాతో సత్కరించారు. చెలుకల తిరుపతి మాట్లాడుతూ ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామంలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, సంఘం సభ్యులు గట్ల శ్రీనివాస్, ప్రకాష్, శ్యామ్ ఉన్నారు.

## నేటి నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్


వేములవాడ, డిసెంబర్ 5: వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నేటి నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ జగన్ మోహన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ప్రదర్శనలు ప్రారంభమవుతాయని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సందర్శనకు అనుమతిస్తామని చెప్పారు. 7న మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల సందర్శనకు అనుమతి ఉంటుందని సూచించారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం!

- గ్రామస్తుల ఫిర్యాదుతో అడ్డుకున్న అధికారులు

చందుర్తి, డిసెంబర్ 5: ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నిస్తూ, ఎలాంటి అనుమతులు లేకుండా చదును చేస్తూ మట్టిని తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే.. రామన్నపేటకు శివారులోని తిరుమలలోద్ది ప్రాంతంలోని సర్వే నంబర్ 177లో మూడెకరాల ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి ఆక్రమించేందుకు యత్నిస్తున్నాడని, భూమిని చదును చేస్తూ మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు గురువారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు పనులను నిలిపివేశారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా, పూర్తిస్థాయి విచారణ చేసి, భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూమి అని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి


మాట్లాడుతున్న డాక్టర్ బీఎన్ రావు

వేములవాడ, డిసెంబర్ 5: పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని బీఎన్‌రావు హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బీఎన్‌రావు పేర్కొన్నారు. గురువారం వేములవాడలోని గ్రంథాలయానికి పలు పుస్తకాలను అందజేసి మాట్లాడారు. ప్రస్తుత యువత సామాజిక మాధ్యమాలను వీడి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. యువతతోపాటు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే పుస్తకాలను తాను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ అనిత, బార్ సోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, వైద్యులు పొలాస రామ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నిర్లక్ష్యం వద్దు

చందుర్తి, డిసెంబర్ 5: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఎంఈఓ వినయ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎన్గల్ జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫుడ్ క్వాలిటీ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ షెడ్, స్టోర్ రూమ్‌లో ఉన్న వంట సామగ్రిని పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలతోనే వంట చేయాలని, కుళ్లిన వాటిని వినియోగించవద్దని సూచించారు. విద్యార్థులకు రోజువారీగా మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన భోజనం పెట్టాలని నిర్వాహకులను ఆదేశించారు.